రాగం : మోహన
28వ మేళకర్త హరికాంభోజి – జన్యరాగం
తాళం : త్రిస్రగతి (క), దాద్రా (హిం)

రచన : కీ॥శే॥ ఏడిద కామేశ్వరరావు
సంగీతం :
గానం : కీ॥శే॥ కుమారి శ్రీరంగం గోపాలరత్నం

# 11. ఒక పిలుపులో పిలిచితే పలుకుతావట

ప॥ ఒక పిలుపులో పిలిచితే పలుకుతావట నా

పలుకులో కులుకుతావట

ఆపద మ్రొక్కుల సామీ

నీ సన్నిధె నా పెన్నిధి

చ॥1 కొండంత దేవుడవని కొండంత ఆశతో నీ

కొండ చేరవచ్చితిని అండ చేర్చి కాపాడరా ॥ఒక పిలుపులో॥

చ॥2 అభయహస్త మున్నదట అభయమూర్తి నీవెయట

అభయదానమిచ్చి నాకు భవతరణ పథమ్ముచూపు ॥ఒక పిలుపులో॥

చ॥3 వడ్డికాసువాడవట వడ్డివడ్డి గుంజుదువట

అసలు లేని వారమయ్య వెతలు బాపి కావవయ్య ॥ఒక పిలుపులో॥